క్లుప్తంగా

ముగ్గుల పోటీలు



మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని మందుల బజార్‌లో 2024 నూతన సంవత్సరం పురస్కరించుకొని సూర్య యూత్ ఆధ్వర్యంలో సోమవారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. 29వ వార్డు కౌన్సిలర్ సువర్ణపు సోమయ్య సావిత్రి విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు విజయ్, అజయ్, సాయికుమార్, కుమార్, హరీశ్ సాయి, శ్రీను, ఉపేందర్ పాల్గొన్నారు.

యువత సన్మార్గంలో నడవాలి



గార్ల: యువత చెడు వ్యసనాలను వీడి సన్మార్గంలో పయనించేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయని న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు జి.సక్రు అన్నారు. మండలంలోని అంజనాపురం గ్రామంలో నూతన సంవత్సరం పురస్కరించుకొని పీవైఎల్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడాపోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పీవైఎల్ మండల కార్యదర్శి మంగీలాల్, రామకుమార్, మాన్యా, ఉపేందర్, సక్రు, రాందాస్, శ్రీను, భీముడు, సాయికుమార్, వెంకన్న, వాగ్యా, రవి, చిట్టి, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపిక



మహబూబాబాద్ రూరల్: ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్‌లో మంగళవారం నుంచి ఐదో తేదీ వరకు జరగనున్న అండర్ –17 బాలబాలికల బేస్ బాల్‌పోటీలకు మండలంలోని వీఎస్.లక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కల్యాణి, గోపిచంద్ ఎంపికయ్యారని హెచ్‌ఎం.ప్రసాదరావు, పీఈటీ సమ్మెట ప్రేమ్‌కుమార్ సోమవారం తెలిపారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, లావణ్య, మోహన్, వెంకన్న, హరీశ్ పాల్గొన్నారు.

ప్రజాపోరాటాల్లో రామన్న పాత్ర మరువలేం

బయ్యారం: పీడిత ప్రజల కోసం జరిగిన ప్రజాపోరాటాల్లో తుడుం రామన్న వహించిన పాత్రను మరువలేమని న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. తుడుం రామన్న వర్ధంతి సందర్భంగా సోమవారం బయ్యారంలోని ఆయన స్మారక స్థూపం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ భిక్షం, నాయకులు వీరభద్రం, అనురాధ, యుగంధర్, శేషు, స్వామి, శ్రీను, సంగయ్య పాల్గొన్నారు.

ఆలయంలో పూజలు

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని జమాండ్లపల్లి వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు జరిగాయి. కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గాదె లింగమూర్తిలక్ష్మీ, రెడిస్ డిజీ ప్రెస్ డైరెక్టర్ దుంపేటి తిరుపతి కవిత దంపతులు, ఫొటోగ్రాఫర్ బాబురావు మంజుల దంపతులు పాల్గొన్నారు.

హనుమాన్ చాలీసా పఠనం



గార్ల: ధనుర్మాసోత్సవాల్లో భాగంగా గార్లలోని లక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో హనుమంతుడికి 108 పర్యాయాలు హనుమాన్ చాలీసా కార్యక్రమంను భక్తులు ఘనంగా నిర్వహించారు. భక్తుడు వేమిశెట్టి శ్రీనివాస్ కవిత దంపతులు కూర్చొని స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించారు. కార్యక్రమంలో భక్తులు జక్కుల పాండురంగారావు, పి.రమేష్‌బాబు, పి.రాంబాబు, కనకశేఖరం, ఎం.రాములు, మాణిక్యమ్మ, అర్చకుడు కేఎల్ఎన్ చార్యులు పాల్గొన్నారు.

న్యూ ఇయర్ వేడుకలు

నెహ్రూసెంటర్: కేక్ కట్ చేస్తున్న అజయ్‌సారథిరెడ్డి



తొర్రూరు: కేక్ కట్ చేస్తున్న మహిళలు



డోర్నకల్: కేక్ కట్ చేస్తున్న బెల్లయ్యనాయక్



దంతాలపల్లి: కేక్ కట్ చేస్తున్న ఎస్సై రమేష్‌బాబు





పెద్దవంగర: బొమ్మకల్లులోని చర్చిలో కేక్ కట్ చేస్తున్న నిరంజన్ రెడ్డి

జిల్లా వ్యాప్తంగా అన్నివర్గాల ప్రజలు సోమవారం న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ప్రధానంగా యువతి, యువకులు, పిల్లలంతా కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం బాణసంచా కాల్చారు. కొత్త సంవత్సరంలో అంతా మంచి జరగాలని ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ఇంటి ముందు రంగురంగు ముగ్గులతో నూతన సంవత్సరానికి స్వాగతం తెలుపుతూ ఎంతో ఆనందంగా గడిపారు. - సాక్షి నెట్‌వర్క్



మరిపెడ రూరల్: వీరారంలో మహిళ వేసిన ముగ్గు



కురవి: వీరభద్రస్వామిని దర్శించుకునేందుకు బారులుదీరిన భక్తులు



తొర్రూరు రూరల్: కేక్ కట్ చేస్తున్న చిన్నారులు



కేసముద్రం: చర్చిలో న్యూ ఇయర్ వేడుకలు..



నర్సింహులపేట: కేక్ కట్ చేస్తున్న పాస్టర్ మోషే

ఎమ్మెల్యేకు శుభాకాంక్షల వెల్లువ



మహబూబాబాద్ రూరల్: ఎమ్మెల్యే దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

మహబూబాబాద్ రూరల్: నూతన సంవత్సర వేడుకల సందర్భాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్, ఉమా దంపతులకు పట్టణ కాంగ్రెస్ నాయకులు పద్మం ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ భూక్య శ్రీను, ఎండీ.ఖలీల్, భూక్య శక్రు, సాయి, గిరిధర్ గుప్తా, ప్రసాద్ రెడ్డి, హరికృష్ణ రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.
కేసముద్రం: ఎమ్మెల్యే మురళీనాయక్‌ను సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డితోపాటు పలువురు నాయకులు కలిసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా పద్మశాలీ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, బొమ్మ వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు పన్నాల సాగర్, ప్రధాన కార్యదర్శి చలమల్ల కిరణ్, నక్క రవి శుభాకాంక్షలు తెలిపారు.

దేశ సమగ్రతను కాపాడేందుకే పోరాటం



మాట్లాడుతున్న శ్రీనివాస్

తొర్రూరు రూరల్: భారతదేశ సమైక్యత, సమగ్రతను కాపాడేందుకే సీపీఎం పోరాటాలు చేస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని కంఠాయపాలెం గ్రామంలో సీపీఎం మండలస్థాయి సమావేశాన్ని గ్రామ పార్టీ కార్యదర్శి మార్క సాంబయ్య అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రాజ్యాంగ వ్యవస్థలను సర్వనాశనం చేస్తుందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్‌పరం చేస్తుందన్నారు. సమావేశంలో సీపీఎం జిల్లా నాయకుడు బొల్లం అశోక్, మండల కార్యదర్శి ఎండీ యాకుబ్, నాయకులు సోమిరెడ్డి, దుర్గయ్య, సాయిమల్లు, బొర స్వామి, గజ్జి రామ్మూర్తి, శంకర్ పాల్గొన్నారు.

గిరిజనేతరులకు హక్కులు కల్పించాలి



నిరాహార దీక్షలో కూర్చున్న సంఘం నాయకులు

బయ్యారం: తరతరాలుగా ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులతో సమానంగా జీవిస్తున్న గిరిజనేతరులకు అన్నిహక్కులు కల్పించాలని కోరుతూ సోమవారం బయ్యారం బస్టాండ్ సెంటర్‌లో నిరాహార దీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా బీసీ సంఘాల నాయకులు జలేందర్, గోవర్ధన్ మాట్లాడారు. తాతలు, తండ్రుల నాటి నుంచి ఏజెన్సీలో నివసిస్తున్న గిరిజనేతరులకు ఎలాంటి హక్కులు కల్పించకపోవటం వలన అనేక ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా పాలకులు ఏజెన్సీలోని గిరిజనేతరులకు ఆస్తి హక్కుతోపాటు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, యాకయ్య, బసవయ్య, వెంకటమల్లు, సుధాకర్, లక్ష్మయ్య, బుచ్చయ్య, అఖిల్, మురళీ, సంతోష్, లింగయ్య, నరేష్ పాల్గొన్నారు.

ఎంపీ కవిత జన్మదిన వేడుకలు



నెల్లికుదురు: ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు



మహబూబాబాద్: చండీయాగంలో పాల్గొన్న ఎంపీ కవిత దంపతులు

నెల్లికుదురు: మండల కేంద్రంలో సోమవారం ఎంపీ మాలోతు కవి జన్మదిన వేడుకలను కవితమ్మ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు కొయ్యడి వెంకన్న ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థానిక పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మహేందర్, అజయ్, రాముగౌడ్, బాలాజీ నాయక్, సతీష్, రామకృష్ణ పాల్గొన్నారు.
గార్ల: గార్లలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఎంపీ కవిత జన్మదిన వేడుకలను సోమవారం బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్, బుడిగ మురళి, సర్పంచ్‌లు ధరావత్ సక్రు పాల్గొన్నారు.

ఎంపీ నివాసగృహంలో చండీయాగం

మహబూబాబాద్: జిల్లా కేంద్రంలోని ఎంపీ మాలోత్ కవిత నివాస గృహంలో సోమవారం అరుణహోమం, చండీయాగం నిర్వహించారు. ఎంపీ మాలోత్ కవిత కుటుంబ సభ్యులంతా పూజలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంపీ మాలోత్ కవిత మాట్లాడుతూ ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలని చండీయాగం నిర్వహించామన్నారు. అనంతరం ఎంపీ కవిత జన్మదినం సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు సత్యవతి రాథోడ్, రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నవీన్‌రావు, వెంకన్న, రంగారావు పాల్గొన్నారు.

నలభై శాతమే విక్రయాలు

డోర్నకల్: కేకులను తయారు చేసే బేకరీలకు కొత్త సంవత్సరం నష్టాలను మిగిల్చింది. కొత్త సంవత్సరం కోసం స్థానిక బేకరీలు పెద్ద ఎత్తున కేకులను తయారు చేశారు. దుకాణాలు సంఖ్య పెరగడంతో కేకుల విక్రయాలు నలభై శాతం కూడా విక్రయించలేదని నిర్వాహకులు తెలిపారు.

అనారోగ్యంతో అర్చకుడి మృతి

గార్ల: గార్లలోని వేంకటేశ్వరస్వామి దేవాలయం ప్రధాన అర్చకుడు రామాయణం మధుస్వామి(52) సోమవారం కన్నుమూశాడు. వారంరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో మృతిచెందాడు. పలువురు ఆయన మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మాజీ ఎంపీపీ మృతి

నెల్లికుదురు: మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ అనుమాండ్ల రామనర్సమ్మ అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. రామనర్సమ్మ 1987లో నెల్లికుదురు మొదటి ఎంపీపీగా పనిచేసింది. నాయకులు మృతదేహాన్ని సందర్శించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పరామర్శ

చిన్నగూడూరు: మండలంలోని విస్సంపల్లి గ్రామానికి చెందిన కొమ్ము ఉప్పలమ్మ(50) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.

నేడు ప్రజాపాలన గ్రామసభలు

మరిపెడ రూరల్: రెండు రోజుల సెలువుల అనంతరం నేడు మంగళవారం నుంచి మండలంలోని పలు గ్రామాల్లో ఆరు గ్యారంటీల ప్రజాపాలన గ్రామ సభలు కొనసాగనున్నాయి. మండలంలోని గాలవారిగూడెం, గుండెపుడి, చిల్లంచర్ల, అబ్బాయిపాలెం, వీరారం, రాంపురం గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించనున్నారు.

చర్చికి సామగ్రి అందజేత

పెద్దవంగర: ప్రతి ఇంటా నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని, సంపద సమృద్ధిగా కలగాలని మాజీ పీసీసీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బొమ్మకల్లు గ్రామంలోని చర్చికి ఆయన సొంత డబ్బుతో రూ.25 వేలు విలువ చేసే సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ హనుమాండ్ల నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి పాడిశెట్టి సైదులు, గ్రామ అధ్యక్షుడు కొడకంటి యాకయ్య పాల్గొన్నారు.

రెడ్యానాయక్‌ను కలిసిన నాయకులు

చిన్నగూడూరు: నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ సింధూర కుమారి, గుడిపూడి నవీన్‌రావు, ఎంపీపీ అరుణ, జెడ్పీటీసీ శారద, సర్పంచ్ పూలమ్మ, ఎంపీటీసీ ఉదయమ్మ పాల్గొన్నారు.

దళితుల అభివృద్ధికి కృషి చేయాలి



నెహ్రూసెంటర్: రాష్ట్రంలోని దళితుల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేయాలని ఎమ్మార్పీఎస్ దండోర రాష్ట్ర అధికార ప్రతినిధి కోండ్ర ఎల్లయ్య అన్నారు. సంఘ సమావేశం జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ.. దళితబంధు లబ్ధిదారులను అందించేలా సీఎం రేవంత్‌రెడ్డి చొరవ తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి దళితులు మద్దతుగా నిలబడి ఓట్లు వేశారని, దళితలపై సానుకూల వైఖరితో దళితబంధు పథకాన్ని కొనసాగించాలన్నారు. ఈ సమావేశంలో పులి శ్రీను, శాగంటి రవి, మల్లెపాక అయిలయ్య, సురేష్, రాధా, జీవన్, యుగంధర్, ఉపేందర్ , సుధారాణి, సంధ్య పాల్గొన్నారు.

లౌకికవాద రాజ్యస్థాపనకు పోరాడుదాం



మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

మహబూబాబాద్ రూరల్: దేశంలో కుల, మతరహిత తాడిత, పీడిత ప్రజల సమస్యలపై పోరాడి సాధించడమే అమరులకు మనం అర్పించే నిజమైన నివాళి అని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సాదినేని వెంకటేశ్వరరావు అన్నారు. మహబూబాబాద్ మండలంలోని కంబాలపల్లి గ్రామంలో సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ కామ్రేడ్ సందు వెంకన్న సంతాప సభ సోమవారం పార్టీ సబ్ డివిజన్ సహాయ కార్యదర్శి గుజ్జు దేవేందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభలో ఏపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి మైస శ్రీనివాస్, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ వైకే వర్గం రాష్ట్ర నాయకులు మండల వెంకన్న, ఐఫ్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జడ సీతారామయ్య, న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు శివారపు శ్రీధర్, ఇడంపాక శ్రీశైలం, పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి పద్మ పాల్గొన్నారు.

అయ్యప్ప మాలధారుల ఇరుముడి



డోర్నకల్: ఇరుముడిలో పాల్గొన్న మాలధారులు



నెల్లికుదురు: నగరసంకీర్తనలో పాల్గొన్న మాలధారులు

డోర్నకల్: స్థానిక బ్యాంక్‌స్ట్రీట్ వేంకటేశ్వరాలయంలో సోమవారం అయ్యప్ప భక్తుల ఇరుముడి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఇరువై మందికి పైగా అయ్యప్ప మాలధరించిన భక్తులకు గురుస్వామి హరినాథ్ ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. స్థానిక వ్యాపారి కాలా మహేందర్‌జైన్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు.

అయ్యప్ప పడిపూజ

మహబూబాబాద్: మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ వరంగల్‌లోని నివాస గృహంలో సోమవారం అయ్యప్పస్వామి మహాపడి పూజ కార్యక్రమం నిర్వహించారు. పూజ అనంతరం శంకర్ నాయక్‌కు మానుకోట మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఫోర్ లీడర్ చిట్యాల జనార్దన్, గోగుల రాజు, మందుల రఘు, శంకర్, శివకుమార్ పాల్గొన్నారు.

అయ్యప్పస్వాముల నగరసంకీర్తన

నెల్లికుదురు: నూతన సంవత్సరం వేడుకలను పురస్కరించుకుని సోమవారం ఇనుగుర్తి మండలం చిన్ననాగారం గ్రామంలో అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో అయ్యప్పస్వాములు అయ్యప్పస్వామి ఉత్సవ విగ్రహాలతో పూలతో అలంకరించిన రథంపై నగర సంకీర్తన కార్యక్రమం వాడవాడలా నిర్వహించారు.

కూలీలొస్తున్నారు..



రైల్వేస్టేషన్ వద్ద మహారాష్ట్ర కూలీలు

డోర్నకల్: మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాల నుంచి డోర్నకల్‌కు పెద్ద సంఖ్యలో కూలీలొస్తున్నారు. మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట తదితర జిల్లాల్లో మిరపతోటలలో కాయ కోత పనులకు వస్తుంటారు. సోమవారం రైళ్లు, ప్రైవేట్ వాహనాల ద్వారా పెద్ద సంఖ్యలో డోర్నకల్ చేరుకుని ఇక్కడి నుంచి రైతులు ఏర్పాటు చేసిన వాహనాల్లో గ్రామాలకు తరలివెళ్లారు.